ప్రజాజ్యోతి

వరంగల్

ములుగు,మహబూబాబాద్, జనగామ, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ

సోమవారం 4-08-2025 | పేజీలు : 6


## పదోన్నతులకు బ్రేక్ పడుతుందా....

ఉపాధ్యాయ పదోన్నతుల సంబరానికి బ్రేక్ పడుతుందా..? కొనసాగుతుందా..? అనే ఉత్కంఠ ఉపాధ్యాయుల్లో మొదలైంది. బదిలీల తర్వాత పదోన్నతులు కల్పించాలని ఉపాధ్యాయ సంఘాలు కోరుతున్నాయి. ప్రభుత్వం దీన్ని పరిగణనలోకి తీసుకోకుండా పదోన్నతుల షెడ్యూలు విడుదల చేసింది. కొందరు ఉపాధ్యాయులు దీనిపై హైకోర్టును ఆశ్రయించారు. హైకోర్టు ఈ కేసును మంగళవారం రోజుకు వాయిదా వేసింది. హైకోర్టు పదోన్నతులు నిలుపుదలకు ఆదేశాలు జారీ చేసి బదిలీలకు ఆదేశాలు ఇస్తే ఎన్నో రోజులుగా ఎదురుచూస్తున్న ఉపాధ్యాయులకు నిరాశ తప్పదని భావిస్తున్నారు. హైకోర్టు నిర్ణయంపై ఉపాధ్యాయుల్లో ఉత్కంఠ నెలకొంది. గతంలో ప్రధానోపాధ్యాయుల పదోన్నతుల్లో కొందరు జిల్లా నుంచి ఇతర జిల్లాలకు వెళ్లారు. ఇప్పటికీ ఇతర జిల్లాలోనే వారు పని చేస్తున్నారు. సొంత జిల్లాలో ఖాళీలు ఏర్పడడంతో ఇతర జిల్లాల్లో ఉన్నవారు రావాలని భావిస్తున్నారు. పదోన్నతులు ఇస్తే ఇతర జిల్లాలకే పరిమితం కావాల్సి ఉంటుందని ప్రధానోపాధ్యాయులు ఆవేదన చెందుతున్నారు. దీంతో హైకోర్టును ఆశ్రయించడంతో మంగళవారానికి వాయిదా పడింది. హైకోర్టు నుంచి ఎలాంటి ఆదేశాలు వస్తాయని ఆసక్తి ఉపాధ్యాయులు ఏర్పడింది.




# పదోన్నతులు.. ఉత్కంఠ..

- మొదలైన ఉపాధ్యాయుల ప్రమోషన్ల ప్రక్రియ
- బదిలీల తర్వాతే ఇవ్వాలని హైకోర్టులో కేసు - రేపు హైకోర్టు విచారణపై ఆసక్తి

**వరంగల్, ఆగస్టు 3 :**
ఉపాధ్యాయులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న పదోన్నతుల ప్రక్రియ వేగంగా జరుగుతోంది. ఈనెల 2 తేదీన ప్రారంభమైన పదోన్నతుల ప్రక్రియ 11వ తేదీ వరకు కొనసాగనుంది. రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఉపాధ్యాయ ఖాళీలు 200 వరకు ఉన్నాయి. ఖాళీగా ఉన్న పోస్టులను పరిగణనలోకి తీసుకొని పదోన్నతుల జాబితాలో సీనియర్ ప్రధానోపాధ్యాయులకు అవకాశం కల్పించనున్నారు. దీనివల్ల రాష్ట్రంలో 3867 మందికి, జిల్లాలో 100 మంది వరకు ప్రమోషన్ల ప్రయోజనం కలుగుతోంది.

జారీ చేసిన షెడ్యూల్ ప్రకారం అధికారులు, ప్రధానోపాధ్యాయులు, సిబ్బంది ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కమిటీలు ఫైనల్ జాబితాను సిద్ధం చేస్తున్నారు.



## సమస్యల వలయములో గోపాల్పూర్ ఎస్సీ బాలుర వసతిగృహం

హాస్టల్ సమస్యలపై విద్యార్థుల సమస్యలపై ప్రశ్నించిన వారిపై హాస్టల్ వార్డెన్ మాటలతో ఎదురుదాడి..

మిగతా 6లో...

# ఎస్ఆర్ కళాశాల విద్యార్థిని ఆత్మహత్య

విద్యార్థిని కళాశాలలోనే ఉరి వేసుకొని అనుమానాస్పద స్థితిలో మృతి

గుట్టు చప్పుడు కాకుండా మృతదేహాన్ని ఎంజీఎం కు తరలింపు

**హనుమకొండ జిల్లా ప్రతినిధి ఆగస్టు 3 (ప్రజాజ్యోతి) :**
హనుమకొండ లోని నయీమ్ నగర్ ఎస్ ఆర్ జూనియర్ కళాశాలలో ఎం పి సి మొదటి సంవత్సరం చదువుతున్న మంచిర్యాల కు చెందిన మిట్టపల్లి శివాని (16) ఉరి వేసుకుని అనుమానస్పదంగా మృతి చెందడం కలకలం రేపుతుంది.

మిగతా 4లో...





# ఘనంగా స్నేహితుల దినోత్సవం

**రాయపర్తి బస్టాండ్ సెంటర్లో కేక్ కట్ చేసి సంబరాలు**



**రాయపర్తి ఆగస్టు 3 ప్రజా జ్యోతి:**
రాయపర్తి మండల కేంద్రంలోని స్థానిక బస్టాండ్ సెంటర్లో ఆదివారం స్నేహితుల దినోత్సవం సందర్భంగా ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, బిఆర్ఎస్ జిల్లా నాయకులు పాల్గొని కార్యకర్తల ఆనందోత్సవాల మధ్య కేక్ కట్ చేసినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లి తండ్రి గురువు తర్వాత స్నేహితుడే ముఖ్యమని ప్రతి వ్యక్తికి ఆస్తులు అంతస్తులు ముఖ్యం కాదని తనను తనను గా చూసే ఉండడం అదృష్టం అన్నారు. ప్రతి ఒక్క వ్యక్తి మంచి స్నేహితులను పొందాలని సంఘంలో మంచి పేరును సాధించుకోవాలని, సౌఖ్యమే కాకుండా స్నేహితులను కూడా మంచి చెడు కార్యక్రమాలను కూడా పాలు పంచ్ చుకునేలా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ గ్రామ మండల జిల్లా నాయకులు యువకులు టిఆర్ఎస్ కార్యకర్తలు మాజీ సర్పంచులు ఎంపీటీసీలు ప్రజా ప్రతినిధి తదితరులు పాల్గొన్నారు.

# స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

**స్నేహితుడి కుటుంబాన్ని ఆదుకున్నందుకు తోటి స్నేహితులకు పలువురు అభినందనలు**

**జనగామ (కొడకండ్ల) ఆగస్టు 03 (ప్రజాజ్యోతి) :**



తోటి స్నేహితుడు ఇటీవల మృతి చెందగా వారి కుటుంబానికి అండగా నిలిచారు తనతో పదో తరగతి చదివిన స్నేహితులు .జనగామ జిల్లా కొడకండ్ల మండలంలోని మొండ్రాయి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2003-04 పదో తరగతి బ్యాచ్కు చెందిన బానోతూ జంభా గత కొద్దిరోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో నాటి పదో తరగతి బ్యాచ్ స్నేహితులు అంతా కలిసి జమ చేసిన రూ. 68000 వేల నగదును మృతి చెందిన స్నేహితుడి భార్య కు అందించారు. మృతి చెందిన స్నేహితుడి కుటుంబానికి అండగా నిలిచిన తోటి స్నేహితుల ఔదార్యాన్ని పలువురు అభినందించారు.

# అభివృద్ధికి మారుపేరు కడియం శ్రీహరి

**గంగమ్మ తల్లికి పూలు జల్లి స్వాగతం పలికిన గుడి వంశీధర్ రెడ్డి**

**లింగాల గణపురం, ఆగస్టు, 3 (ప్రజా జ్యోతి):**మండలంలోని జీడికల్లు గ్రామంలో దేవుని చెరువుకు స్టేషన్ఘన్పూర్ రిజర్వాయర్ నుండి గోదావరి జలాలు విడుదల చేయగా మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కడియం శ్రీహరి వరంగల్ పార్లమెంటు సభ్యురాలు కడియం కావ్య చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే కడియం శ్రీహరి చెరువుతో గ్రామంలోని దేవుని చెరువు నిండడం రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారని రైతుల పక్షాన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొల్లూరి శివకుమార్,మండల నాయకులు,సమన్వయ కమిటీ సభ్యులు, పి ఎస్ సి ఎస్ చైర్మన్లు, దేవస్థాన కమిటీ వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్లు,రైతులు,గ్రామశాఖ అధ్యక్షులు,ఇందిరమ్మ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# నిరుపేదల సేవ చేయడం ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ లక్ష్యం

**-ఎస్సార్ అర్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి**





**రాయపర్తి ఆగస్టు 3 ప్రజా జ్యోతి:**
సమాజంలో ఆర్థిక ఇబ్బందులు పడుతున్న, ఏలాంటి ఆస్తులు పాస్తులు లేక ఇబందులు పడుతున్న నిరుపేద కుటుంబాలకు సేవ చేయడమే తన లక్ష్యమని ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా నాయకులు, చేరికల కమిటీ సభ్యులు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలో ని వివిధ గ్రామాలలో తండా బాట కార్యక్రమంలో భాగంగా సుడిగాలి పర్యటన చేసి వివిధ అనారోగ్య కారణాలతో అవస్థలు పడుతూ ఆసుపత్రుల్లో చికిత్స పొంది ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న ఆర్తులను అనాథలను ఎలాంటి ఆసరా లేని వారిని గ్రామాల్లో వారి ఇండ్లకు వెళ్లి పరమర్శించిమనోధైర్యాన్ని కల్పించి బియ్యం, నిత్యావసరాలు, ఆర్థిక సహాయం అందించిన శ్రీనివాస్ రెడ్డి. ఈ సందర్భంగా ప్రజలు ఆయన ను వేనోళ్ల కీర్తించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు మండలంలోని మైలారం గ్రామంలోనీ ఎస్సీ కాలనీలో చిర్ర కులస్తుల అభ్యర్థన మేరకు వారి కుల దైవం ఎల్లమ్మ గుడి నిర్మాణం కోసం స్థలం ఖరీదు చేయడానికి 50 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. అలాగే కొండూరు, ఎర్రగుంట తండా, జింకురారం తండా జయరామ్ తండా (కె,), తేట్టేకుంట తండ, రాయపర్తి, ఏ ఏకే తండా, సూర్య తండా, బిలు నాయక్ తండా, బురహాన్ పెల్లి తదితర గ్రామాలలో మృతుల కుటుంబాలను పరామర్శించారు. జయరామ్ తండా లో వధూవరులను ఆశీర్వ దించి పెళ్ళికానుకలను అందించి శు భాకాంక్షలు తెలిపారు. ట్రై సైకిలను పంపిణి ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అనిమిరెడ్డి, మాజీ జెడ్పిటిసి రంగు కుమార్ గౌడ్, మాజీ సర్పంచులు గారె నరసయ్య, కర్ర రవీందర్ రెడ్డి, గజవెల్లి ప్రసాద్, ఉబ్బని సింహాద్రి,ఎల్ల స్వామి, ఎం డి యూసఫ్, మధుకర్ రెడ్డి, చందు రాము, లక్ష్మణ్ ,అయిత రామచందర్ ఏ కే తండా ,సూర్య తండా, నాయక్ తండ మాజీ సర్పంచులు టిఆర్ఎస్ కార్యకర్తలు మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాధికారం లక్ష్యంగా బిసి లు అందరూ ఏకం కావాలి

**మన ఆలోచన సాధన సమితి రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ ఆవుల వెంకట్ యాదవ్**

**జనగామ (కొడకండ్ల) ఆగస్టు 03 (ప్రజాజ్యోతి) :**
రాజ్యాధికారం లక్ష్యంగా బిసి లు అందరూ ఏకం కావాలని మన ఆలోచన సాధన సమితి రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ ఆవుల వెంకట్ యాదవ్ పిలుపునిచ్చారు. బీసీలు ఏకం కావాలి అనే సంకల్పంతో మన కోసం మన పిల్లల భవిష్యత్తు కోసం మన అందరి విముక్తి కోసం బీసీల చైతన్యమే లక్ష్యంగా మన ఆలోచన సాధన సమితి ఏర్పాటు అయిందని అన్నారు. ఆదివారం కొడకండ్ల మండల కేంద్రంలో మన ఆలోచన సాధన సమితి జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన ఆలోచన సాధనలిసమితిలో అనేకమంది మేధావులు, కార్మిక కర్షక సంఘాల నాయకులు, విద్యార్థి, యువజన, ఉద్యోగ మహిళ సంఘాల నేతలు అనేకమంది జత కలిశారని అన్నారు. మొదటి విడత గ్రామ బాట కార్యక్రమంలో భాగంగా జూన్ 1న 37 శాసనసభ నియోజకవర్గాల పరిధిలో ని 135 ప్రాంతాల్లో గ్రామ గ్రామాన జెండా ఆవిష్కరణ సమావేశాలు నిర్వహించినట్లు తెలిపారు. రెండో విడత ఆగష్టు 3 ఆదివారం నాడు గ్రామ గ్రామాన జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు జరుగుతున్నాయని, దానిలో భాగంగా ఆదివారం కొడకండ్ల, ఏడునూతుల గ్రామాలలో జెండా ఆవిష్కరణ నిర్వహించినట్లు తెలిపారు. కులాలు, పార్టీలకు అతీతంగా బీసీలందరూ ఏకం కావలసిన సమయం ఆసన్నమైనదనీ , దేశవ్యాప్తంగా సగానిపైగా ఉన్న బీసీలందరూ 50 శాతం పైగా ఉన్నప్పటికీ ఒకటి నుంచి రెండు శాతం మించని అగ్ర వర్ణాలు పాలకులై పరిపాలిస్తున్నారు. మన అనైక్యతే వారికి బలం. రాష్ట్రంలో 119 శాసనసభ స్థానాల్లో ఎస్సీ ఎస్టీలు కలిపి 31 స్థానాలు పోతే 88 స్థానాలకు గాను బీసీలు కేవలం 19 స్థానాలలో మాత్రమే ఉన్నారని అన్నారు. పాలకుర్తి నియోజకవర్గంలో స్వాతంత్రం వచ్చిన తర్వాత 1951లో జరిగిన మొట్టమొదటి సార్వత్రిక ఎన్నికల నుండి మొన్న జరిగిన 2023-24 వరకు జరిగిన ఎన్నికలలో శాసనసభ పార్లమెంటు ఎన్నికల్లో అగ్రవర్ణాల వారు పోటీ చేసి గెలుపొంది పరిపాలన చేశారని, కేవలం రెండుసార్లు మాత్రమే బీసీలు పోటీ చేసే అవకాశం వచ్చినప్పటికీ పద్మశాలి ముద్దుబిడ్డ నల్ల నరసింహులు, మాచర్ల జగన్నాథం గౌడ్ పోటీ చేసినప్పటికీ బీసీలకు బీసీలే ఓట్లు వేయక ఓడగొట్టారని, దీనికి కారణం బిసిలు ఐక్యమత్యంగా లేకపోవడమే చైతన్యం లేకపోవడమేనని అన్నారు. ఆ చైతన్యము ఐకమత్యం తీసుకురావడం రాజ్యాధికారమే లక్ష్యంగా చేసుకుని ఏర్పడింది మన ఆలోచన సాధన సమితి అని తెలిపారు. వినూత్నమైన రీతిలో అట్టడుగు స్థాయి నుండి బీసీ ఉద్యమం బలంగా నిర్మించాలని స్పష్టమైన రోడ్ మ్యాప్ తో రాజకీయ పార్టీలకు అతీతంగా, క్రియాశీలకంగా ప్రతి ఒక్కరిని కదిలించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సుంకరనేని కోటేశ్వర్, ముంజల శ్రీనివాస్ ,బోయిన కమలాకర్, నర్మెట్ట శ్రీనివాస్ గౌడ్, దూదిగాని నాగరాజు, బోయిని జనార్ధన్ ,బట్టు రవి ,బోయిని రామకృష్ణ ,తుమ్మ వెంకన్న, తుమ్మ గోవర్ధన్ ,పసునూరి లక్ష్మణ్ ,అక్కనాపల్లి విగ్నేష్ ,పెనుగొండ భాస్కర్, కోల నరేష్, కడారిఉపేందర్ , తదితరులు పాల్గొన్నారు. ఏడునూతుల గ్రామంలోని కార్యక్రమంలో రాయారపు కన్నయ్య, నీరటి శంకరయ్య ,పాము లక్ష్మీనారాయణ, మా శెట్టి శ్రీనివాస్, ఎలికట్టే మధు ,ఎలికట్టె శ్రీనివాస్ ,దేశగానీ సురేష్ ,కుదురుపాక యాదయ్య, మిట్టపల్లి వీరస్వామి, ముంజాల శ్రీనివాస్, బోయిని కమలాకర్, తదితరులు పాల్గొన్నారు.



# లావుడియా వెంకన్న కుటుంబాన్ని పరామర్శించిన కృష్ణమాచారి

**రాయపర్తి ఆగస్టు 3 ప్రజా జ్యోతి:** పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి,టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు ఆదివారం లౌడ్యా వెంకన్న కుటుంబాన్ని పరామర్శించిన పాలకుర్తిసోమనాథఆలయచైర్మన్టీఎంకృష్ణమాచార్యులు.రాయపర్తి ఆగస్టు 3 ప్రజా జ్యోతిరాయపర్తి మండలం,జయరాం తండా గ్రామానికి చెందిన లౌడ్య బద్రు కుమారుడు లౌడ్య వెంకన్న ఇటీవల అనారోగ్యంతో మరణించగా ఆదివారం వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి,కుటుంబ సభ్యులను పరామర్శించిన ఆర్థిక సహాయం అందించిన పాలకుర్తి సోమనాథ ఆలయ చైర్మన్ టీఎం కృష్ణమాచార్యులు . ఈ



కార్యక్రమంలతోటసుదర్శన్,జక్కులసారంగం,గజ్జివెంకటయ్య,గజ్జి చిన్న వెంకన్న,గ్రామ పార్టీ అధ్యక్షులు లౌడ్యా అనిల్,లౌడ్యా శ్రీనివాస్,లౌడ్యా జేతురా%శీ% తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు పోటీతత్వాన్ని పెంచుకోవాలి: ప్రిన్సిపాల్ మాంకాల యాదగిరి

**నెక్కొండ ఆగస్టు 3:(ప్రజాజ్యోతి):** విద్యార్థులు తమలో ఉన్న పోటీతత్వాన్ని పెంపొందించుకుంటేనే భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించగలరని ప్రజ్ఞ కోచింగ్ సెంటర్ ప్రిన్సిపాల్ మాంకాల యాదగిరి అన్నారు. నవోదయ టాలెంట్ టెస్ట్ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పోటీ ప్రపంచంలో ముందుండాలని, జ్ఞానాన్ని ఆయుధంగా మలుచుకుని సమాజంలో మార్పు తీసుకురావాలని పిలుపునిచ్చారు.ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ ఆర్థిక, సామాజిక, రాజకీయ రంగాల్లో పరిపూర్ణత సాధించాలని ఆయన అన్నారు. విద్యను కేవలం పుస్తకాలకే పరిమితం చేయకుండా, అది సమాజాన్ని చైతన్యపరచడానికి ఉపయోగపడాలని ఉద్బోధించారు.



అంతేకాకుండా, విద్యార్థులు మాదకద్రవ్యాలు, వ్యసనాలకు దూరంగా ఉండి, సన్మార్గంలో నడవాలని తల్లిదండ్రులకు సూచించారు. ఈ టాలెంట్ టెస్ట్ కు హాజరైన ప్రతి ఒక్కరిలోనూ గెలుపు స్ఫూర్తి నింపేలా ఈ కార్యక్రమం సాగింది.

# ఆపదలో అండగా సామాజిక సేవ యూత్


**మహాముత్తారం,ఆగస్టు 3. ప్రజాజ్యోతి:** మండలంలోని నిమ్మగూడెంలో 16 సంవత్సరాలుగా ఒక పాప వికలాంగులుగా బాధపడుతుందని నిమ్మగూడెం యూత్ సభ్యులు కొంతమంది యామనపల్లిసామాజిక సేవ యూత్‌దృష్టికి తీసుకెళ్లారు.స్పందించిన సామాజిక సేవ యూత్ సభ్యులు డబ్బులు పోగుచేసుకొని పాపకు ఆదివారం వీల్ చైర్ అందించారు.ఈకార్యక్రమంలో ప్రెసిడెంట్ రత్నం లక్ష్మణస్వామి వైస్ ప్రెసిడెంట్ జనగం రాజారాం రత్నం రఘు జాడి తరుణ్ జాడి మంజునాథ్ రత్నం సిద్ధూ అంతర్గాం రామకృష్ణ అంతర్గం లక్ష్మీరాజులు పాల్గొన్నారు. స్పందించిందిన సామాజిక సేవ



యూత్ సభ్యులకు నిమ్మగుడం యూత్ కృతజ్ఞతలు తెలిపారు.

# కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు ప్రజలు వినియోగించుకోవాలి

**బిజెపి గిరిజన మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి గుగులోత్ స్వరూప**



**కొత్తగూడ ఆగస్టు 3 ప్రజాజ్యోతి:** కేంద్ర ప్రభుత్వం పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లి రాబోయే స్థానిక ఎన్నికల్లో బీజేపీ పార్టీ అభ్యర్థుల గెలుపుకై కృషి చెయ్యాలని బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి గుగులోత్ స్వరూప పిలుపునిచ్చారు.కొత్తగూడ మండల కేంద్రం లో కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథకాల కు సంబందించిన కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం కేంద్ర ప్రభుత్వపథకాలు వివరిస్తూ మండల కేంద్రం లోని వర్తక,వ్యాపార సంస్థల వారికీ మరియు ప్రజలకు పంపిణీ చేశారు. నరేంద్ర మోదీ గారి నాయకత్వం లో దేశం అభివృద్ధి చెందుతుందని, గ్రామ స్థాయి వరకు కేంద్ర ప్రభుత్వ పథకాలు చేరుతున్నాయని నేడు గ్రామాల్లో సీసీ రోడ్లు,ఉచిత బియ్యం,మరుగుదొడ్లు,యూరియా సబ్సిడీ ఉచిత గ్యాస్,ముద్ర యోజన, విశ్వకర్మ యోజన, ఇలా అనేక పథకాలు లబ్ధిదారులకు అందిస్తున్నారని అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమం లో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి బోనాల ప్రవీణ్ చారి, బీజేపీ గిరిజన మోర్చా వనభందు సెల్ రాష్ట్ర కన్వీనర్ బోడ. నవీన్ నాయక్,సీనియర్ నాయకుడు తోటకూరి మధు, బీజేపీ మండల ఉపాధ్యక్షుడు కొట్టె శ్రీనివాస్,సీనియర్ నాయకులు బానోత్ హరిలాల్, తుపాకుల పరుశురాం,గుగులోత్‌రూప్లానాయక్,చేవ్వ రాంచందర్,వాసు,గంగాపురపు బిక్షపతి, బోడ సుమన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# స్నేహబంధాలను పదిలపరుచుకోవాలి

**తొర్రూరు సిఐ గణేష్**




**తొర్రూరు, ఆగస్ట్ 3 ( ప్రజా జ్యోతి ):** స్నేహ బంధాలను పదిల పరుచుకోవాలని తొర్రూరు సిఐ గణేష్ అన్నారు. ప్రపంచ స్నేహితుల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం పట్టణంలోని విశ్రాంతిభవనంలో ప్రత్యేక వేడుకలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన సీఐ గణేష్ సమక్షంలో కేక్ కట్ చేసి, ఫ్రెండ్షిప్ బాండ్లు కట్టుకున్నారు. ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ కష్టాన్ని తెలుసుకొని బాధలను తొలగించేందుకు మనసా వాచా ఇష్టపడే బంధమే స్నేహమన్నారు. మానవ సంబంధాలు నానాటికి మృగ్యం అవుతున్న ఈ రోజుల్లో స్నేహబంధం ఇప్పటికీ తన ఉనికిని చాటుతుందని తెలిపారు. ఆరోగ్యకర స్నేహాన్ని పెంపొందించుకోవాలని, చెడు స్నేహాలు చేసి భవిష్యత్తును పాడు చేసుకోవద్దని సూచించారు. యువత డ్రగ్స్, మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలని, లక్ష్యసాధన దిశగా ముందుకు సాగాలని కోరారు. మంచి స్నేహాల వల్ల జీవితంలో అభివృద్ధి సాధిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి మంగళపల్లి శ్రీనివాస్,ఐజేయు జాతీయ కౌన్సిల్ సభ్యుడు దూలం శ్రీనివాస్,చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు మచ్చ సురేష్, నిర్వాహకులు కల్లూరి నాగేంద్ర చారి, గోపారపు నాగేశ్వరరావు, దామెర సరేష్, శ్రీరామ్ రాజమౌళి, బోనగిరి శంకర్, దేవరకొండ కృష్ణ ప్రసాద్, కె.కృపాకర్ రాజు, మదర్ వాలంటరీ అధ్యక్షుడు సిరికొండ విక్రమ్,లయన్ రేవూరి వెంకన్న, సిరి శ్రీనివాస్, ధరావత్ జై సింగ్, వేర్పుల వెంకన్న, గుణగంటి శ్రీనివాస్,జర్నలిస్టులు, వ్యాపారస్తులు తదితరులు పాల్గొన్నారు.

# గొల్లకురుమలు అన్ని రంగాల్లో ముందుండాలి

**జీఎంపిఎస్ జిల్లా కార్యదర్శి బొల్లం అశోక్**



**తొర్రూరు, ఆగస్ట్ 3 ( ప్రజా జ్యోతి ):** గొల్ల కురుమలు సంఘటితమై రాజకీయ ఆర్థిక రంగాలలో ముందుండాలని గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం జిల్లా కార్యదర్శి బొల్లం అశోక్ కోరారు. ఆదివారం మండలంలోని వెలికట్ట గ్రామంలో గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం జిఎంపిఎస్ సభ్యత్వ నమోదును గ్రామ పెద్ద గొల్ల పోసాని రాములు సొసైటీ అధ్యక్షులు నక్క కొమురెల్లి ల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బొల్లం అశోక్ మాట్లాడుతూ ప్రభుత్వం నుండి ఇటీవల బ్లూ టంగ్ వ్యాక్సిన్ (నీలి నాలుక) ఉచితంగా వేస్తున్నారని గొర్ల కాపర్లు పశువైద్యంతో మాట్లాడి వ్యాక్సిన్ వేయించుకోవాలని సూచించారు. నేటి గొల్ల కురుమ యువత సంఘటితమై రాజకీయంగా ఎదిగేందుకు కృషి చేయాలని.... గొల్ల కురుమ హక్కుల సాధన కోసం ఉద్యమాలకు కూడా సిద్ధం కావాలని అన్నారు. గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం గొర్ల కాపరుల కోసం నిరంతరం పోరాటం చేస్తూ ఎన్నో హక్కులను సాధించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కొమ్మనబోయిన యాకయ్య, జిల్లా నాయకులు పోసాని సంతోష్ యాదవ్, ఎద్దు మల్లేష్ యాదవ్, వెలికట్ట గ్రామ యాదవులు యువకులు గొర్ల కాపర్లు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల మెరుగైన అభ్యాస ఫలితాలకై ఏఐ , ఏఐ ద్వారా స్ఫూర్తి పథం

**-జిల్లా కలెక్టర్ : రిజ్వాన్ భాషా షేక్**

**జనగామ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 03 (ప్రజాజ్యోతి) :** ప్రస్తుతం నడుస్తున్న సాంకేతిక యుగానికి తగ్గట్లుగా విద్యారంగం కూడా మారాల్సిన అవసరం ఉందని ప్రభుత్వం అలోచించి విద్యారంగాన్ని ప్రక్షాళన చేసి నేటి ఆధునిక కాలానికి తగ్గట్లు విద్య ఉండాలని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఆర్టిఫిషల్ ఇంటిలిజెన్సీ ని పరిచయం చేసిందని దీనిని జిల్లాలోని అన్ని పాఠశాలల్లో పూర్తి స్థాయిలో ఉపయోగించుకునేలా వివిధ కార్యక్రమాలను చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆదివారం ఒక ప్రకటన లో తెలిపారు. సాంప్రదాయ బోధన పద్ధతుల్లో తరగతి గదిలో ఉన్న ప్రతి విద్యార్థికి ఒకే విధంగా బోధన ఉంటుందని, కానీ ప్రతి విద్యార్థి అభ్యాస శైలి వేరుగా ఉంటుందని కొందరికి విజువల్ లెర్నింగ్ బాగా నచ్చుతుంటే, మరికొందరికి ఆడియో లేదా ప్రాక్టికల్ పద్ధతులు నచ్చుతాయన్నారు. ఇలాంటి సమయంలో, ఏఐ ఆధారిత విద్య ప్రతి విద్యార్థికి ప్రత్యేకమైన అభ్యాస పద్ధతులను అందిస్తాయని ఇవి వారి బలహీనతలు, శక్తిమంతమైన అంశాలను విశ్లేషించి, దానికి తగిన అభ్యాస మార్గాన్ని సూచిస్తాయన్నారు. కృత్రిమ మేధస్సు మానవ మేధస్సును ప్రేరేపిస్తుందని, స్మార్ట్ కంటెంట్, సాంప్రదాయ బోధనా పద్ధతులను విప్లవాత్మకంగా మార్చడమే కాకుండా, మొత్తం అభ్యాస ప్రక్రియ ప్రాధాన్యత ను అలాగే ఇంటరాక్టివిటీని మరింత పెంచుతుందన్నారు. పాఠశాలల్లో తెలివైన ఏఐ సాంకేతికతను చేర్చడం వల్ల ఉపాధ్యాయులు సమయం తీసుకునే పనులను ఆటోమేటిక్ గా చేయడం ద్వారా విద్యార్థులు తమ కేరిర్ పైన దృష్టి పెట్టడానికి అవకాశం ఉంటుందన్నారు.గమ్యం లేని ప్రయాణం, లక్ష్యం లేని శ్రమ అన్నీ వృథా ఈ వాక్యం జీవిత సత్యాన్ని ప్రతిబింబిస్తుంది అని అంటున్నారు.జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ : చదువులో చక్కటి తెలివితేటలు, ఏదైనా సాధించగల సామర్థ్యం ఉన్న విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో ఉన్నప్పటికీ సరైన దిశ నిర్దేశం లేకపోవడం వల్ల క్షేత్ర స్థాయి సందర్శన లకు వెళ్ళినప్పుడు భవిష్యత్ లో మీరు ఏ కేరిర్ లో కొనసాగాలి అని అడిగినప్పుడల్లా ఆ విద్యార్థులకు సరైన అవగాహన లేకపోవడం వల్ల తోచిన సమాధానాన్ని తోటి విద్యార్థులు చెప్పిన లక్ష్యాన్నే ఇతరులు చెప్పడం గమనించిన జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ విద్యార్థుల జీవితాల్లోకి వెలుగుల మెరుపులు నింపే స్ఫూర్తి పథం అనే వినూత్న కార్యక్రమాన్ని శనివారం యశ్వంత్ పూర్ పాఠశాల నుంచి ప్రారంభించారు. నాలుగు మంచి మాటలు చెప్తే



అవి ఒక నాలుగు రోజులు మాత్రమే గుర్తు ఉంటాయని కానీ ఒక దృశ్యాన్ని చూస్తే అది మనసులో ఉండిపోతుందని భావించి ఇందుకు ఆర్టిఫిషల్ ఇంటిలిజెన్సీని ఎంపిక చేసి దీని ద్వారా ఉపాధ్యాయులు విద్యార్థుల అంతర్గత శక్తులు, ఆసక్తులు, స్వభావ లక్షణాలను గుర్తించి, వారి బలాల ఆధారంగా తగిన లక్ష్యాన్ని నిర్ధారించేందుకు పునాది వేస్తారని కలెక్టర్ తెలిపారు. స్ఫూర్తి పథం కార్యక్రమం ద్వారా...విద్యార్థుల ఫోటోలను ఏ ఐ ద్వారా చాట్ జిపిటి లో అప్లోడ్ చేసి ఆ లక్ష్యానికి అనుగుణంగా దృశ్యాన్ని సృజనాత్మకంగా మలిచి, ప్రింటౌట్ తీసి తరగతి గదిలో అతికిస్తారన్నారు. ఈ ప్రక్రియ వల్ల విద్యార్థుల్లో ఒక దృఢ సంకల్పాన్ని, నిరంతర ప్రేరణను నెలకొల్పుతుందని, ప్రతి రోజు తమ లక్ష్యాన్ని ప్రతిబింబించే చిత్రాన్ని చూసే విద్యార్థి, క్రమంగా ఒక సానుకూల దృక్పథంతో, గమ్యాన్ని చేరేందుకు స్ఫూర్తిని, దిశను, ధైర్యాన్ని పొందుతారన్నారు. దీనిలో సాంకేతికత, ఉపాధ్యాయుల పలు దశల మార్గనిర్దేశనం సమన్వయం కావడం ఒక విశిష్టత అని, ఏం చదవాలో ఎలా చదివితే తమ కేరిర్ ఉన్నతంగా మారుతుందని విద్యార్థులు గ్రహించే అవకాశం ఉంటుందని అప్పుడు పాఠశాల కు క్రమం తప్పకుండ వస్తారన్నారు. రోజురోజుకి ప్రభుత్వ పాఠశాలలో భోధన జిల్లా విద్యాశాఖ పక్షాన ఈ కార్యక్రమం విద్యార్థుల భవిష్యత్తు పట్ల నిబద్ధతను, చిత్తశుద్ధిని చాటిచెప్పుతోందని కలెక్టర్ పేర్కొన్నారు. స్ఫూర్తి పథం కేవలం విద్యా కార్యక్రమం కాదు ఓ విద్యార్థి జీవిత మార్గదర్శకం అని చెప్తున్న కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తమ పిల్లల భవిష్యత్ కోసం ఇంతటి మంచి కార్యక్రమాన్ని ప్రారంభించినందుకు కలెక్టర్ స్ఫూర్తి ప్రధాత గా నిలిచిపోతారని విద్యార్థుల తల్లిదండ్రులు సంతోషాన్ని వ్యక్త పరుస్తున్నారు.

# ఎస్ ఆర్ కళాశాల విద్యార్ధిని ఆత్మహత్య


**విద్యార్థిని కళాశాలలోనే ఉరి వేసుకొని అనుమానాస్పద స్థితిలో మృతి**

**గుట్టు చప్పుడు కాకుండా మృతదేహాన్ని ఎంజీఎం కు తరలింపు**





**హనుమకొండ జిల్లా ప్రతినిధి ఆగస్టు 3 (ప్రజా జ్యోతి) :** :హనుమకొండ లోని నయీమ్ నగర్ ఎస్ ఆర్ జూనియర్ కళాశాలలో ఎం పి సి మొదటి సంవత్సరం చదువుతున్న మంచిర్యాల కు చెందిన మిట్టపల్లి శివాని (16) ఉరి వేసుకుని అనుమానస్పదంగా మృతి చెందడం కలకలం రేపుతుంది. విద్యార్థిని తల్లిదండ్రులకు కుటుంబీకులకు ఎలాంటి సమాచారం అందించకుండ శివాని మృతదేహాన్ని కళాశాల యజమాన్యం వరంగల్ ఎంజీఎం మార్చురికి తరలించడం జరిగింది. గుట్టు చప్పుడు కాకుండా మృతదేహాన్ని ఎంజిఎం మార్చురీకి తరలించడం పై పలు అనుమానాలు కలుగుతున్నాయి. ఇదిలా ఉంటే మృతురాలు రాసిన సూసైడ్ నోట్ సంఘటన స్థలంలో లభ్యమైంది. కళాశాలలో చేర్చే ముందు విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు ఒక్కసారి ఆలోచించాలని ఆ లేఖలో శివాని తన అవేదన వ్యక్తం చేసింది. కళాశాల ఎదుట తల్లిదండ్రులు బంధువులు విద్యార్థి సంఘాలు ఆందోళన చేపట్టడం జరిగింది. సంఘటన స్థలానికి పోలీసు వారు చేరుకొని దర్యాప్తు చేపడుతున్నారు పూర్తి వివరాలు తెలియాల్సి ఉన్నాయి.





# బిజెపి సంక్షేమ పతకాలు ప్రజల కు వివరించాలి

**మండల అధ్యక్షులు గుర్రపు నాగరాజుగౌడ్**



**టేకుమట్ల ఆగస్టు 3 ప్రజాజ్యోతి న్యూస్:** టేకుమట్లమండలంలోని రామకృష్ణాపూర్(టీ) గ్రామంలో బిజెపిపార్టీ మండల అధ్యక్షులు గుర్రపు నాగరాజుగౌడ్ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ పథకాలను ప్రజలకు వివరిస్తూ మహా సంపార్క్ అభియాన్ కరపత్రాలనుపంపినిచేశారు. కార్యక్రమంలోమండలప్రధానకార్యదర్శులు బండారి సమ్మయ్య,గాజుల అజయ్,ఉపాధ్యక్షులు సంద ప్రభాకర్, రాజేందర్ రెడ్డి,జిల్లా సీనియర్ నాయకులు కూర సురేందర్ రెడ్డి,ప్రశాంత్,రాజేందర్ రెడ్డి,బూతు అధ్యక్షులు మండల నాయకులు వివిధ మోర్చా నాయకులు తదితరులు పాలుగోన్నారు.

# నిరుపేదలకు..అండగా"వాసూరి పౌండేషన్ ట్రస్ట్"..

**-గౌడుగు నాగేశ్వరి కుటుంబానికి ఆర్థిక సహాయం**

**అందజేసిన వాసం అరుణాదేవి-సురేందర్**



**సంగెం,ఆగస్టు03(ప్రజాజ్యోతి):** కష్టకాలంలో ఉన్న కుటుంబాలకు వాసూరి పౌండేషన్ ట్రస్ట్ ఎల్లప్పుడు అండగా ఉంటుందని ట్రస్ట్ చైర్మన్ వాసం సురేందర్ దంపతులు అన్నారు.ఆదివారం రోజున వాసం అరుణదేవీ సురేందర్ దంపతుల కుమారుడు వాసం విశ్వతేజ అమెరికాలో ట్రేస్లా కంపెనీలో ప్రాసెస్ ఇంజనీరుగా పనిచేస్తున్నాడు.తన సొంత గ్రామం అయినా సంగెం మండలం కొత్తగూడెంలో ఇటీవల ప్రమాదవషాత్తు మరణించిన గొడుగు రమేష్ కుమార్తె అయినా గొడుగు నాగేశ్వరి డిగ్రీ రెండవ ఇయర్ చదువుతుండగా తనకు ఆర్థిక ఇబ్బందులు ఉన్నట్టు గ్రామస్థులు తన తండ్రి అయినా వాసం సురేందర్(డిఎస్పీ)కీ తెలపగా,ఆ విషయం తన తండ్రి ద్వారా తెలుసుకున్న విశ్వతేజ తన తల్లిదండ్రుల పేరున వాసూరి ఫౌండేషన్ ట్రస్ట్ స్థాపించి తన తల్లిదండ్రులు వాసం అరుణ దేవీ సురేందర్ మాజీ సర్పంచులు వాసం సాంబయ్య,వాసం సురేష్ బాబు,ఎనబోతుల సదయ్య,డీలర్ వాసం సాంబయ్య,ననుమాస యాకయ్య,ననుమాస శ్రీను,హంస సారయ్య,కొండా నరేష్,దడిగేలా రామస్వామి,వాసం వర్ధరాజులు,రాజేందర్,వాసం శివ సమక్షంలో రూ.ఇరవై అయిదు వెల రూపాయల చెక్కును గొడుగు నాగేశ్వరి వాళ్ళ కుటుంబ సభ్యులు తల్లి గొడుగు మంజుల,అన్నలు శివ నాగరాజు లకు అందచేయడం జరిగింది.ఈ సందర్బంగా వాసం విశ్వతేజ మాట్లాడుతూ..గ్రామస్థుల సహాయ సహకారాలు ఉంటే ముమ్మందు ఇంకా పేద విద్యార్థుల చదువు కోసం వాసూరి ఫౌండేషన్ ద్వారా ఎల్లప్పుడూ తాను సహాయం చేస్తూ ఉంటానని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామస్థులు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# చెల్పూర్ లో విద్యుత్ అంతరాయము

**గణపురం ప్రజాజ్యోతి ఆగస్టు 03:**

11కేవీ చేల్పూర్ %ూా+ూా% ఫీడర్ లో విద్యుత్ లైన్ మరమత్తులు చెట్ల కొమ్మలు తొలగించే కార్యక్రమం జరుగు తున్నాయి, కావున ఉదయం 08:00 గంటల నుండి మధ్యానం 01:00 గంటల వరకు విద్యుత్ అంతరాయం జరుగును, కావున అట్టి ఫిడర్ పరిది లోని విద్యుత్ వినియోగ దారులు సహకరించగలరని విద్యుత్ ఏ ఈ వెంకటరమణ తెలిపారు.

# ఎల్కతుర్తి అభివృద్ధిని చూసి ఓర్వలేక బిజెపి నాయకుల దుష్ప్రచారం

## కాంగ్రెస్ పార్టీ నాయకులు

**ఎల్కతుర్తి ఆగస్టు 3 (ప్రజా జ్యోతి):**
ఎల్కతుర్తి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఆదివారం మీడియా సమావేశం ఏర్పాటు చేశారు తేదీ 2/8/2025 రోజున బిజెపి మండల అధ్యక్షులు శ్రీకాంత్ యాదవ్ హుస్నాబాద్ ఎమ్మెల్యే మంత్రి పొన్నం ప్రభాకర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు గాను మీడియా సమావేశం ఏర్పాటు చేసి ఈ సందర్భంగా మాజీ సింగిల్ విండో చైర్మన్ గోలి రాజేశ్వరరావు మాట్లాడుతూ.బిజెపి ప్రభుత్వం ఏమీ అభివృద్ధి చేసిందని మాట్లాడు తున్నారని ప్రశ్నించారు ఇంతవరకు కేంద్రం నుండి మండలానికి ఏదైనా స్పెషల్ నిధుల ద్వారా అభివృద్ధి చేశారా అని ప్రశ్నించారు మీరు చేసిన వ్యాఖ్యలు నీళ్ల మీద దెబ్బ వేసి కాంగ్రెస్ ప్రభుత్వం పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకునేది లేదని స్వయంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ పొన్నం ప్రభాకర్ కి బహిరంగంగా సభలోనే మెచ్చుకున్నారని హుస్నాబాద్ నియోజకవర్గంలో అన్ని విధాల అభివృద్ధి చేస్తున్నారని బండి సంజయ్ తెలియజేశారు మాట్లాడే ముందు ఎవరిపై విమర్శిస్తున్నాము గుర్తుచేసుకొని మాట్లాడవలసిందిగా కోరారు ఎల్కతుర్తి మండల కేంద్రంలో ఒక సంవత్సర కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం నుండి కస్తూర్బా పాఠశాలకు 2.8 కోట్లు మంజూరు చేయించి శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించామని అదేవిధంగా ఎల్కతుర్తి మండల కేంద్రంలో 130 కె.వి కి విద్యుత్ కి 47 కోట్లు మంజూరు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుంది ఎల్కతుర్తి మండల కేంద్రాన్ని గత



ప్రభుత్వం ఏమి చేయలేకపోయినా మంత్రి పొన్నం ప్రభాకర్ చొరవతో ఎల్కతుర్తి జంక్షన్ సర్కిల్ రూపు రేఖలు మారిపోవడం జరుగుతుంది ఒకప్పుడు ఏ విధంగా ఉండేదో ఇప్పుడు ఏ విధంగా ఉందో కళ్ళు తెరిచి చూసుకోవాల్సిందిగా బిజెపి నాయకులను కోరుచున్నాము సెంట్రల్ లైటింగ్ విషయంలో పనులు జరుగుతున్నాయి ఇకనైనా విమర్శించే ముందు ఆలోచించి మాట్లాడాలని బిజెపి నాయకులను కోరుచున్నాము మీరు ఏమీ అభివృద్ధి చేశారు మేము ఏమీ అభివృద్ధి చేస్తున్నామో చర్చకు సిద్ధమని ప్రశ్నించారు ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో చైర్మన్ గోలి రాజేశ్వరరావు, మాజీ మండల అధ్యక్షులు అంబాల స్వామి కడారి సురేందర్ బొంకురి యాదగిరి. కోరే పున్నం చందర్. కడారి అశోక్ మాటూరి సారయ్య అంబాల రాజు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# జయగిరి-లక్నవరం గ్రామంలో గ్రావెల్ రోడ్డు పనులు ప్రారంభం

**హసన్‌పర్తి, ఆగస్టు-03(ప్రజాజ్యోతి):**
హసన్‌పర్తి మండల అభివృద్ధే ప్రధాన లక్ష్యంగా జయగిరి గ్రామంలోని లక్నవరం రోడ్డుకు గ్రావెల్ రోడ్డు వేసే పనులు ప్రారంభమయ్యాయి. వర్ధన్నపేట శాసనసభ్యులు కే.ఆర్. నాగరాజు ఆదేశాల మేరకు హసన్‌పర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ పనులు చేపట్టారు.ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులైన రేణికుంట్ల పవిత్ర మహేష్ ఇంటి వద్ద కాంగ్రెస్ నాయకులు ముగ్గు పోసే కార్యక్రమంలోనూ పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హసన్‌పర్తి మండల పార్టీ అధ్యక్షులు పోరెడ్డి మహేందర్ రెడ్డి, ఆత్మకూరు మార్కెట్ వైస్ చైర్మన్ తంగళ్ళపల్లి తిరుపతి, జయగిరి గ్రామ పార్టీ అధ్యక్షులు రామంచ ప్రభాకర్, ఆత్మకూరు మార్కెట్ డైరెక్టర్ పల్లె దయాకర్, మాజీ ఎంపీటీసీ రేణికుంట్ల పరమేశ్వరి, హసన్‌పర్తి మండల నాయకులు సందరాజు సంతోష్, జయగిరి గ్రామ ఉపాధ్యక్షులు కసరబోయిన సుభాష్, ప్రధాన కార్యదర్శి జనగాని సంతోష్, ఎస్సీ సెల్



అధ్యక్షులు రేణికుంట్ల ప్రవీణ్, ఎన్ఎస్‌యుఐ అధ్యక్షులు గొర్రె సతీష్, మాజీ సర్పంచ్ పిట్టల రామస్వామి, ముదిరాజ్ సంఘం మాజీ అధ్యక్షులు బొజ్జ రాజకుమార్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పిట్టల రాజకుమార్, జనగాని రమేష్, పోగుల రాజకుమార్, రేణికుంట్ల ఆనంద్,తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనేతర రైతుల సమస్యలపై భూ భారతి సునీల్ కు వినతి పత్రం అందజేత

**బయ్యారం,ఆగస్టు 3. ప్రజా జ్యోతి:**
మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం గిరిజనేతర రైతులు గిరిజన రైతులు అనేక సంవత్సరాల నుండి భూమిని నమ్ముకొని సాగు చేస్తూ జీవనం గడుపుతున్నారు.వారికున్న వనరులు ప్రధాన సమస్య సాగు భూమి, శనివారం భూభారతి ప్రదాత, రైతు సంక్షేమ సంఘం కమిషన్ నాయకులు ఎం.సునీల్ కు రైతు వేదికలో రైతు సాగు యాత్ర లో బాగంగా రైతు సాగు,భూ సమస్యలపై సలహాలు సూచనల అందించారు.ఈ సందర్భంగా మండల రైతులు నాయిని ఇంద్రారెడ్డి,తుమ్మల శ్రీనివాస్,ఈ ప్రాంత రైతులు ఎదుర్కొంటున్న పలు కీలక అంశాలను భూభారతి సునీల్ కు మెమోరాండం ఇచ్చి సమస్యలను వివరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏజెన్సీ ఏరియాలో గిరిజనేతరులకు పట్టాలు ఉన్న, సాదా బైనమా ద్వారా పట్టాలు ఇవ్వాలని వారు కోరారు. భూ భారతిలో పట్టాలు ఉన్న రైతులకు పార్టేషన్,సాధాబైనమా ద్వారా గిరిజనేతరులకు నష్టం వాటిల్లే విధంగా ఉన్నట్లు,ఎరువులు తెచ్చుకోవాలన్న పంటలను అమ్ముకోవాలన్న భూమి హక్కు పత్రాలు ఉంటేనే ఈ ప్రాంత సాగు గిరిజన రైతులకు మాత్రమే లాభం చేకూరుతుందని వారి దృష్టికి తీసుకువచ్చారు.అనేక రోజులుగా ఈ సమస్యను ఎదుర్కొంటున్నట్లు ఈ ప్రాంత రైతులు



గుర్తించినట్లు వారి దృష్టికి తీసుకువచ్చారు.ఈ సందర్భంగా సునీల్ రైతులతో మాట్లాడుతూ దీనిపై భూభారతిలో అనేక కీలక అంశాలనుపొందుపరచాల్సి,ఉందని,గిరిజన,గిరిజనేతర,ఇతరులు రైతులు నష్టపోకుండా సాగు రైతులు నష్టపోకుండా ఈ ప్రాంత ప్రజలకు అసౌకర్యం కలగకుండా భూభారతి సర్దుబాటు చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో తిరుమల వెంకటరెడ్డి,బందెల కళింగ రెడ్డి,హచ్చు మండల ఆదర్శ రైతులు భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఫ్రెండ్ షిప్ డే వేడుకలు



**దామెర, ఆగస్టు 03 (ప్రజాజ్యోతి):**
స్నేహితుల దినోత్సవం రోజున పూర్వ విద్యార్థులు స్నేహితుల దినోత్సవ వేడుకలు జరుపుకున్నారు. స్నేహితుల దినోత్సవం సందర్భంగా దామెర పాఠశాలలో 1994 - 95 విద్యా సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసిన పూర్వ విద్యార్థులు ఒక ప్రైవేటు రిసార్ట్ లో స్నేహితుల దినోత్సవ వేడుకలు జరుపుకున్నారు. గత సంవత్సరం నుండి ప్రతి స్నేహితుల దినోత్సవం రోజు అందరూ కలుసుకొని స్నేహితుల దినోత్సవాన్ని జరుపుకోవాలని గతంలోనే తీర్మానించుకొని ఆ తీర్మానం ప్రకారం ఈరోజు అందరూ కలుసుకొని ఘనంగా స్నేహితుల దినోత్సవ వేడుకలను జరుపుకున్నారు ఈ బ్యాచ్ కు చెందిన విద్యార్థులు ఒక సొసైటీ ని కూడా ఏర్పరచుకొనివిజయవంతంగాసొసైటీనిజరుపుకొనినడిపించుకుంటున్నారు . మీరు బ్యాచ్ లో పెట్టిన సొసైటీ విజయవంతంగా నడుస్తున్నది. ఈ వేడుకలలో వడ్డేపల్లి మోహన్, తుమ్మ శ్రీనివాస్, అల్లాడి రాజేందర్, దామెర కుమారస్వామి, దామెర ప్రవీణ్, మీరు శివ, అంబాల కృష్ణ, సంతోష్, జన్మత, రాధిక, రజిత, సుకిని రాజేశ్వరి, సుష్మ, స్వరూప, కృష్ణవేణి, ఎడ్ల రమేష్, ప్రమోద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# యువత సమాజ సేవలో ముందుండాలి

## డాక్టర్ విజయచందర్ రెడ్డి

**దామెర,ఆగస్టు03(ప్రజాజ్యోతి):**యువత సమాజ సేవలో ముందుండాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, రెడ్ క్రాస్ చైర్మన్ డాక్టర్ విజయచందర్ రెడ్డి తెలిపారు. గణేష్ మండపం నిర్మాణానికి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, రెడ్ క్రాస్ చైర్మన్ డా. పి.



విజయచందర్ రెడ్డి ఆదివారం ఆర్థిక సహాయం అందించారు. దామెర మండలంలోని లాదెల్ల గ్రామంలో వినాయక చవితి ఉత్సవాల కోసం రైజర్స్ యూత్ అసోసియేషన్ సభ్యులు ఏర్పాటు చేయనున్న గణేష్ మండపం నిర్మాణం కొరకు, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఇండియన్ రెడ్ క్రాస్ చైర్మన్ డా. పెసరు విజయచందర్ రెడ్డి తమ వ్యక్తిగత విరాళంగా రూ. 5000 లను అందజేశారు. ఈ సహాయాన్ని కలసాని శివ, కలసాని గిరిధర్, పచిమట్ల ప్రశాంత్, కలసాని పవన్ కళ్యాణ్, రాకేష్ లకు అందజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ డా. విజయచందర్ రెడ్డి మాట్లాడుతూ.యువత సమాజంలో సేవా కార్యక్రమాల్లో ముందుండటం గర్వకారణం. పండుగల సందర్భంగా సామూహికంగా సమావేశమయ్యే వేదికలు సాంస్కృతిక చైతన్యం పెంచుతాయి. ఇలాంటి కార్యక్రమాలకు సహకరించడం నా బాధ్యతగా భావిస్తున్నట్లు తెలిపారు.

# మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించిన

## ఎమ్మెల్యే గండ్ర సత్తన్న

**గణపురం ప్రజాజ్యోతి ఆగస్టు 03:**గణపురం మండలం బుర్రకాయల గూడెం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు భోగం సాయిలు తల్లి అనారోగ్య సమస్యతో బాధపడుతూ మృతి చెందగా విషయం తెలుసుకున్న భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు శోకసముద్రంలో ఉన్న వారిని



పరామర్శించి మనోధైర్యం కల్పించారు. అదే గ్రామానికి చెందిన పోడేటి చిన్న సమ్మయ్య గారు ఇటీవల మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు వారి వెంట భూపాలపల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రేపాక రాజేందర్ మాజీ మత్స్యశాఖ చైర్మన్ మునిగాల రమేష్ ముదిరాజ్ భూపాల్ పల్లి జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు పోశాల మహేష్ గౌడ్ సీనియర్ నాయకులు దూడపాక దుర్గయ్య మాజీ ఎంపీటీసీ కాలువ సాగర్ మైనార్టీ నాయకులు జానీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిజెపి అధ్యక్షుడు రామచందర్ రావును కలిసిన బిజెపి మండల నాయకులు

**బయ్యారం, ఆగస్టు 3. ప్రజా జ్యోతి:** మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం అభివృద్ధి, పార్టీ విస్తరణ,ఇతర పరిస్థితులపై వివరించేందుకు బయ్యారం మండల బిజెపి పార్టీ ప్రధాన కార్యదర్శి తుమ్మల శ్రీనివాస్ కోశాధికారి క్రాంతి కుమార్ ఆదివారం తెలంగాణ రాష్ట్ర బిజెపి చీఫ్ రామచంద్రరావును హైదరాబాదులో వారి నివాసంలో కలిసినట్లు ఆదివారం తెలిపారు. .ఈ సందర్భంగా బయ్యారం



మండలంలో పార్టీ విస్తరణ గురించి వివరించినట్లు తెలిపారు. పార్టీలో పలు అంశాలను వారి దృష్టికి తీసుకువెళ్లినట్లు తెలిపారు.వాటిలో బయ్యారం చెరువు,కాలువ మారమ్మతులు, బయ్యారం పెద్ద చెరువు కు సీతారామ ప్రాజెక్టు నీరు తరలించడం, నీటి సమస్యలు, ఏజెన్సీలోని గిరిజనేతర రైతుల సమస్యలను వారి దృష్టికి తీసుకువచ్చినట్లు తెలిపారు. దీనిపై సానుకూలంగా స్పందించి తమకు చేతనైన సహాయం అందించి మండల అభివృద్ధికి సహకరిస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

## కోటగుళ్లలో జిల్లా ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్ దంపతుల పూజలు

**గణపురం ప్రజాజ్యోతి ఆగస్టు 03:** కాకతీయుల కళా క్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో శ్రావణమాసం ఆదివారం పర్వదినాన్ని పురస్కరించుకొని భూపాలపల్లి జిల్లా ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కోడూరు నవీన్ కుమార్ సుమతి దంపతులు కుటుంబ సమేతంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా కోటగుళ్లు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని సాదరంగా ఆహ్వానించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు.పూజా కార్యక్రమాల అనంతరం అర్చకులు నాగరాజు వారిని శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా



గోశాలలో పనిచేస్తున్న గణేష్ కు మూడు నెలల వేతనం రూ.15 వేలు నవీన్ కుమార్, సుమతి దంపతులు వేలు అందజేశారు.

## సమస్యల వలయములో గోపాల్పూర్ ఎస్సీ బాలుర వసతిగృహం

### హాస్టల్ సమస్యలపై విద్యార్థుల సమస్యలపై ప్రశ్నించిన వారిపై హాస్టల్ వార్డెన్ మాటలతో ఎదురుదాడి..

**ఎల్కతుర్తి ఆగస్టు 3 (ప్రజా జ్యోతి):** ఎల్కతుర్తి మండలం లోని గోపాల్పూర్ గ్రామంలో ఎస్సీ బాలుర వసతిగృహం శిథిలావస్థకు చేరుకోవడంతో, వర్షాకాలం కావడం వలన విద్యార్థులు భయాందోళన గురవుతున్నారు.అపరిశుభ్రమైన టాయిలెట్స్ వలన విద్యార్థులు అనారోగ్యానికి గురవుతున్నారు..హాస్టల్ సమస్యలపై విద్యార్థులకు కావలసిన వసతులపై సంబంధిత అధికారి హాస్టల్ వార్డెన్ గారితో మాట్లాడితే, మీకు సంబంధం లేదని నిర్లక్ష్యమైన సమాధానం చెబుతున్నారు.విద్యార్థులకు సంబంధించిన ఆట సామాగ్రి మరియు వ్యాయామానికి సంబంధించిన మెటీరియల్ సమకూర్చండి అని అడిగితే స్టోర్ రూమ్ లో ఉన్నాయని,ఉంటే చూపించండి సార్, విద్యార్థులకు ఇవ్వండి అని అడిగినందుకు, మీకు చూపించవలసిన అవసరం లేదని ఎదురు దాడి చేశారు.విద్యార్థులకు త్రాగడానికి మినరల్ వాటర్,తినే ఆహారం సన్న బియ్యం అందిస్తున్నారా లేదా అని వంటగదిని విద్యార్థుల



సమక్షంలో పరిశీలన చేసినందుకు , వార్డెన్ మీకు అవసరం లేదని మాటలతో ఎదురు దాడి చేస్తున్నారు.దళిత విద్యార్థులు చదువుకునే హాస్టల్స్ లో వసతులపై బాధ్యతగల సామాజిక కార్యకర్తలు, బాధ్యత గల మీడియా ప్రతినిధులు తెలుసుకునే ప్రయత్నం చేస్తే, మీకు అవసరం లేదని, మమ్మల్ని ప్రశ్నించడానికి మీరు ఎవరని, సంబంధిత వార్డెన్ వారికున్న రాజకీయ పలుకుబడితో ప్రశ్నించిన వారిని బెదిరింపులకు గురి చేస్తున్నారు.విద్యార్థులు చెప్పిన సమస్యలపై వార్డెన్ ను అడగగా, ప్రశ్నించిన వారిపైన,మీకు ఏంటి సంబంధం అని, మీకు అవసరం లేదని తప్పుడు ఆరోపణలు చేస్తూ, మాటలతో ఎదురుదాడి చేస్తున్నారు..ఇలాంటి అధికారులపై, ప్రభుత్వ ఉన్నతాధికారులు తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాము.పేద విద్యార్థులు చదువుకునే ఎస్సీ ఎస్టీ బీసీ వసతి గృహాల సమస్యలపై ప్రభుత్వం ప్రత్యేకమైన దృష్టి సారించి వాటిని పరిష్కరించాలని కోరుతున్నాము..

## యువత రావాలి మార్పు కావాలని బీజేపీ పార్టీలో చేరిక

**చెన్నారావుపేట ఆగస్టు 3 (ప్రజా జ్యోతి):** చెన్నారావుపేట మండలం పుల్లయ్య బోడు గ్రామ పంచాయితీ లింగ్యా తండాకి చెందిన యువ నాయకుడు లిభూక్యా నరేష్ తో పాటు 10మంది పెద్దలు మరియు యువకులు జిల్లా కౌన్సిల్ మెంబర్ దుంకదువ్వ రంజిత్ ఆధ్వర్యంలో బీజేపీ జిల్లా ప్రధానకార్యదర్శి గోగుల రాణా ప్రతాప్ రెడ్డి సమక్షంలో బీజేపీ పార్టీలో చేరరు ఈ సందర్భంగా రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ.బిఆర్ఎస్,కాంగ్రెస్ పార్టీల మోసపూరిత హామీలపై విసుగు చెంది రాబోయే రోజుల్లో భారతీయ జనతా పార్టీ మాత్రమే ప్రత్యాయమని గ్రహించి పెద్ద ఎత్తున పార్టీలో చేరుతున్నారన్నారు.గత ప్రభుత్వంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ, ప్రస్తుతం ఉన్న ప్రభుత్వంలో కాంగ్రెస్ పార్టీ



ప్రజలకు అమలు కానీ హామీలు ఇచ్చి మోసం చేస్తున్నా రెండు పార్టీలకు రాబోయే స్థానికఎన్నికల్లో బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారన్నారు,రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో యువతకే అవకాశం కల్పించి వారిని ప్రజాప్రతినిథులుగా చేసి వారిని రాజకీయంగా ముందుకు తీసుకెళ్తానని అన్నారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు దామరప్పుల శేఖర్ ,ఉపాధ్యక్షులు కందాల చంద్రమౌళి ప్రధాన కార్యదర్శులు కీసరి సాంబరాజు మురహరి విజయ్ ,బీజేవైఎం జిల్లా కార్యదర్శి ఎర్ర రాజు పాల్తీయ శశీందర్ మారటి ఉప్పలయ్య ,బానోత్ నరేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పాలనలో పేదల వైద్యానికి పెద్దపీట

**- వీరబోయిన సంపత్ యాదవ్**



**బయ్యారం,,ఆగస్టు 3. ప్రజా జ్యోతి:** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పేదల వైద్యానికి పెద్దపీట వేసిందనడానికి నూతనంగా రేషన్ కార్డు పొందిన ప్రతి కుటుంబానికి ఆరోగ్యశ్రీ పథకాన్ని సైతం త్వరలో ప్రవేశపెడతామని రాష్ట్ర ప్రభుత్వం తెలపడం పట్ల మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు వీరబోయిన సంపత్ యాదవ్ హర్షం వ్యక్తం చేశారు.రాష్ట్రంలోని రేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి యధావిధిగా ఆరోగ్యశ్రీ పథకాన్ని అమలు చేస్తామనడం ప్రజా ప్రభుత్వ పాలనకు నిదర్శనమన్నారు. కార్పొరేట్ వైద్యా సదుపాయలు పేదలకు అందించాలనే లక్ష్యంతో ఐదు లక్షల వరకు పరిమితితో ఉన్న ఆరోగ్య శ్రీ పథకాన్ని పది లక్షలకు పెంచిందని,రేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి ఆరోగ్యశ్రీ పథకం ద్వారా పేదవారు లబ్ధి పొందుతారని అన్నారు.నూతన రేషన్ కార్డులు పొందిన లబ్ధిదారులకు ఆరోగ్య శ్రీ సేవలు కూడా త్వరలో అందుతాయని పేదల వైద్యానికి పెద్దపీట వేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీ ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు.

## ఎల్.పి.ఆర్. కన్వెన్షన్ హాల్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే జీఎస్సార్



**గణపురం ప్రజాజ్యోతి ఆగస్టు 03**

గణపురం మండల కేంద్రంలో నూతనంగా నిర్మితమైన ఎల్.పి.ఆర్. ఏసీ కన్వెన్షన్ హాల్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. బుద్దారం గ్రామానికి చెందిన లింగంపల్లి వేణుగోపాల్ రావు సొంతంగా నిర్మించిన ఈ హాల్‌ను భూపాలపల్లి శాసనసభ్యులు శ్రీగండ్ర సత్యనారాయణరావుప్రారంభించారు.ప్రారంభోత్సవ సందర్భంగా కన్వెన్షన్ హాల్ యాజమాన్యం ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికి, సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే జ్యోతి ప్రజ్వలన చేసి హాల్‌ను అధికారికంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే జీఎస్సార్ మాట్లాడుతూ, “గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి ఆధునిక సదుపాయాలు ప్రజలకు ఎంతో ఉపయోగపడతాయి. పెళ్లిళ్లు, శుభకార్యాల కోసం శుభ్రంగా, విశాలంగా ఉండే హాల్స్ అవసరం. ఈ కన్వెన్షన్ హాల్ అవసరాన్ని తీర్చగలదు,” అని అన్నారు.కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, స్థానికులు, హాల్ యాజమాన్యం ఇతర అతిథులు పాల్గొన్నారు.

